సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



# ధ్యానం వలన ప్రశాంతత లభిస్తుంది

**- సీనియర్ సివిల్ జడ్జ్ కే.వెంకటేశ్వరరావు**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం ఉదయం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో రామచంద్రపురం మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కే.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం కేసు టెన్షన్ లో సతమవుతూ ఉంటారని అన్నారు. యోగాసనాలు ఆ వ్యక్తి యొక్క శారీరక వశ్యత సమన్వయం మరియు బలాన్ని మెరుగు పరుస్తుందని అయితే శ్వాస పద్ధతులు మరియు ధ్యానం ప్రశాంతంగా మరియు ఎక్కువ అవగాహన పెంపొందించడానికి ఈ యోగ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ మాట్లాడుతూ మానసిక స్పష్టత భావోద్వేగ స్థిరత్వం మరియు అంతర్గత శాంతి భావాన్ని ఈ యోగా ద్వారా పెంపొందించుకోవచ్చు అని అన్నారు. అనంతరం యోగా మాస్టర్ సీనియర్ న్యాయవాది గాడేపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగ ఆసనాలతో క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిజం శారద మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్లా పృద్వి రామయ్య, న్యాయవాదులు కాకులవరకు రామచంద్రరావు, దొమ్మలపాటి సత్యనారాయణ, నీలం మధుసూదన్‌రావు, కె.వి.సత్యనారాయణ, చిప్పాడ గోవిందాచార్యులు, శేషు కుమార్, నేలపాటి వీరభద్రరావు, సన్నపు కుమారస్వామి, చోడి జాన్ రత్నం, కె.జానకి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు ట్యాంకులకు
# నూరుశాతం క్లోరినేషన్ చేయించాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆదేశం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించేలా నూరు శాతం మంచినీరు ట్యాంకులకు క్లోరినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జె.నివాస్..క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సమావేశాలు, తాగునీరు సరఫరాలో వివిధ గ్రామాల్లో ఎదురైన సమస్యలు.. వాటి పరిష్కారం, మంచినీరు ట్యాంకులకు క్లోరినేషన్, మురికి కాలువల్లో ఉన్న వాటర్ పైపులైన్ల ప్రస్తుత పరిస్థితి, మంచినీరు పరీక్షలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నిర్వహించాల్సిన కార్యకలాపాలపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఈవోపీఆర్ఆర్డీ, పంచాయతీ సెక్రెటరీలతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు సమస్యల పరిష్కారం, మంచినీటి ట్యాంకుల క్లొరినేషన్, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై ప్రతి సోమవారం మండలస్థాయిలో సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు అందించేలా మంచినీరు ట్యాంకులకు నూరు శాతం శుభ్రంగా క్లోరినేషన్ చేయించాలన్నారు. అధికారులు ఈ అంశంపై దృష్టి పెట్టి ఒక ప్రత్యేక డ్రైవ్ లా వారం రోజులు పాటు ఈ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. క్లోరినేషన్ చేసిన తేదీ, ఫోటోలు వివరాలు పంపించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రతి వీధిలో ఉన్న తాగునీటి పైపులైన్లు, మురికి కాలువల కింద ఉన్న పైప్లైన్ల ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు పంపించాలన్నారు. తాగునీరుకు సంబంధించి మెట్ట ప్రాంత గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్రమం తప్పకుండా తాగునీటి పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో కచ్చితంగా అమలు చేయాలన్నారు.

ప్రాముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను దాదాపుగా అరికట్ట వచ్చని ఆయన పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకుని గ్రామంలో ప్రతి గృహాన్ని దర్శించి, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయాలన్నారు. కాచిన నీళ్లను తాగడమే కాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ ఇతర సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.

సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, జిల్లా పరిషత్తు డిప్యుటి సీఈవో జీఎస్. రామ్ గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డివిజనల్ అభివృద్ధి అధికారులు పి.నారాయణ మూర్తి, కెఎన్వీ ప్రసాద్ రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాసుల దైనందిన జీవితంలో
# యోగ ఒక భాగం కావాలి

**- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ జె.నివాస్**

**కాకినాడ, మేజర్న్యూస్ :** ప్రజల దయనుందిన జీవితంలో యోగ ఒక భాగం చేసుకోవడం ద్వారా అద్భుత ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్కేటింగ్ ఆడిటోరియంలో పతంజలి, బ్రహ్మకుమారి సంస్థల యోగా గురువులు..దాదాపు వెయ్యి మందితో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె.నివాస్ హాజరై, యోగాసనాలు సాధన చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసులు తమ దయనందిన జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని కోరారు. రోజు 45 నిమిషాలు యోగాసనాలతో పాటు ఇతర శారీరక శ్రమ చేయడం ద్వారా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రతిరోజు యోగాసనాలు సాధన చేయడం ద్వారా నిత్యం తీరికలేకుండా, హడావుడి జీవితాలు జీవిస్తున్న వారు తమ వృత్తి జీవితాన్ని నిర్వహించుకోవడానికి శరీరం సహకరించాలంటే యోగ ప్రక్రియలు చాలా చాలా అవసరమని ఆయన తెలిపారు. యోగా అంశాన్ని ప్రపంచ దేశాలకు మన దేశం పరిచయం చేసిందని, ఇది మన దేశం యొక్క ప్రత్యేకమైన అంశమని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు మన యోగా ప్రక్రియను అనుసరించడం భారతీయులుగా గర్వించదగ్గ విషయమని, ఏ వయసు వారైనా యోగాను సాధన చేయవచ్చున్నారు. జిల్లా ప్రజలు ఈ సంవత్సరం యోగ దినోత్సవం రోజు నుంచైనా యోగాసనాలు సాధన చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాకినాడనగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసరావు, పతాంజలి, బ్రహ్మకుమారి సంస్థల ప్రతినిధులు, జిల్లా ఆయుష్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ఎంఈఓ వర ప్రసాదరావు, పాచ్చా సాహెబ్ ఉచ్చిలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ, ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసుకి, ముసలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి ప్రమాణ స్వీకారంతో గ్రామాల్లో పండుగ వాతావరణం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కూటమి అభ్యర్థి టిడిపి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రంపచోడవరం ఎమ్మెల్యేగా విజయం సాధించి శుక్రవారం ఉదయం అమరావతిలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని వాడవాడలా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు కేక్ కట్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన అధ్యక్షులు కేబుల్ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి పండగ వాతావరణం తలపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జ్యోతి, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, పెడిరెడ్ల సత్తిబాబు, ము ప్పన సావిత్రివాసంశెట్టి గంగాధర్, నల్ల సత్తిబాబు, మాతి రెడ్డి సోమి నాయుడు, గుప్త, మధు వాసు అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## పాము కాటుకు వ్యవసాయ కూలీ మృతి

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పాము కాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజావొమ్మ ంగిలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం రాజవొమ్మంగి పంచాయతీ శ్రీరామ్ నగర్ కు చెందిన వ్యవసాయ కూలీపాతాళ బాబురావు(45) పొలం నుండి ఇంటికి వెళుతుండగా విష సర్పం కుడి కాలిపై కాటు వేయడంతో భయంతో దగ్గర్లో ఉన్న ఇంటికి పరుగున వెళ్లి సోమ సిల్లి పడిపోవడం జరిగింది. కుటుంబీకులు హుటాహుటిన రాజవొమ్మంగి పి హెచ్ సికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యాధికారి సుష్మ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాబురావుకు భార్య ఇరువురు సంతానం కలరు. బాబురావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# పైడా సమావేశ మందిరం ప్రారంభం

**కాకినాడ, మేజర్న్యూస్ :** 21 టౌన్ హాల్ ప్రాంగణంలో పైడా కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో సుమారు 35 లక్షల రూపాయలు వ్యయంతో పైడా వెంకటనారాయణ బ్లాక్‌పేరిట నిర్మించిన అత్యాధునిక సమావేశ మందిరాన్ని శుక్రవారం ఉదయం టౌన్ హాల్ కమిటీ చైర్మన్ జి.సత్యనారాయణమూర్తి (నానాజీ),కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్యలు సంయుక్తంగా ప్రారంభించారు.అనంతరం పున్నయ్య మాట్లాడుతూ లిటరరీ అసోసియేషన్ పేరిట నిర్వహిస్తున్న టౌన్ హాల్ ప్రాంగణంలో సభలు సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ప్రత్యేక బ్యాన్ క్విట్ హాల్ నిర్మించడం జరిగిందని చెప్పారు. సభ్యులతోపాటు నగర ప్రజలుఈకొత్తసేవలను వినియోగించు కోవలసిందిగా కోరారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా కేవలం ఒక రోజుకి 15 వేల రూపాయలు మాత్రమే రుసుముగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. అన్ని సమావేశాలతో పాటు వివాహాలు జరిపించుకునేందుకు వీలుగా నిర్మాణం చేయడం జరిగిందని, పూర్తిగా ఏసి సదుపాయం కూడా కల్పించడం జరిగిందని చెప్పారు. శతాబ్దాల చరిత్ర కలిగిన లిటిల్ అసోసియేషన్ (టౌన్‌హాల్) కమిటీ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు క్రీడా విద్య వైద్య ఆరోగ్య శిబిరాల కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కమిటీ సభ్యుల సహకారంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. సమావేశం మందిరం ఇంత అందంగా తీర్చి దిద్దిన అడపా వాసు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.ఈ సమావేశ మందిరంతో పాటు 16 రూములు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని కూడా వినియోగించుకోవడానికి వీలుగా కల్పించామని వివరించారు.కార్యక్రమంలోఉపాధ్యక్షులుజి.వై.రఘునాథ్,కోశాధికారి ఎం.సూర్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు ఎస్.జి.ఆర్. సుబ్రహ్మణ్యం,బచ్చు శివప్రసాద్, బసవ ప్రసాద్, బచ్చు శేఖర్, ఎం సత్యనారాయణ, నెక్కంటి శ్రీనివాస్, పి.రామచంద్ర రాజు, పెద్దిరెడ్డి సతీష్ తోపాటు వెచ్చ ఆనంద్, దంగేటి ప్రసాద్, పైడా కుటుంబ సభ్యులు, భమిడిపాటి శ్రీకృష్ణ,గొల్లబాబు,వై.ఏస్.ఎన్. టౌన్ హాల్ కమిటీ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## పెరవలి వశిష్ట స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం

పెరవలి, మేజర్న్యూస్: ప్రపంచ యోగ దినోత్సవం జూన్ 21వ తేదీ నజరుపుకుంటున్న సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి లో వశిష్ట స్కూల్ నందు జూన్ 21వ తేదీ శుక్రవారం వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ ఓలేటి నారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ యోగా శిక్షకుడు ఓలేటి నారాయణరావు మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ వల్ల యోగాని ప్రపంచ మానవులందరూ నేర్చుకుంటున్నారు అభ్యసిస్తున్నారు ప్రయోజనాలు పొందుతున్నారు అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించు కోవడానికి, ఆయుష్మనుపెంచుకోవడానికి యోగాను మించింది లేదని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి అన్నారు. యోగాతోఒత్తిడి దూరమవుతుంది. ఆరోగ్య సమస్యలు చాలావరకుతగ్గిపోతాయి అన్నారు. యోగాకు వస్తున్న ప్రాచు ర్యం,పెరుగుతున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని 2014 సంవత్సరం నుంచి ప్రపంచ దేశాలన్నీ జూన్ 21నయోగదినోత్సవాన్ని పాటిస్తున్నాయి అన్నారు.మానవ జీవితానికి పరమౌషధం యోగం. వైద్య విజ్ఞాన శాస్త్రాలు సైతం యోగాకు యోగ్యతా పత్రం ఇచ్చాయి. యోగ ఒక సమగ్ర జీవన విధానం. ఇందులో అనేక ప్రక్రియలు ఉంటాయి.ప్రాణాయామంతో పాటుగా అనేక భౌతిక పద్ధతుల ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచటానికి ఇవి దోహదం చేస్తాయి అన్నారు. అయితే యోగ అంటేఆసనాలతో సరిపెట్టుకోవడం కాదు. అప్పటివరకూ స్తబ్దుగా, నిర్లక్ష్యంగా జీవించిన వారు క్రమశిక్షణను పాటించటం,అస్తవ్యస్తంగా ఉన్న జీవనవిధానాన్ని సరి చేసుకోవటం. జీవన సమతౌల్యానికి యోగా ని మించింది లేదు అన్నారు.యోగ అంటే తదేక ధ్యానం. మేలిమి జీవనానికి ఉపాయం. శాంతి సంతోషాల కూడిక. ఓర్పు నేర్పుల కూర్పు. యోగ అన్ని విధాలా కవచం అన్నారు.యోగ అంటే కఠినమైన వ్యాయామం చేయడంకాదు.శరీరాన్ని చిత్రవిచిత్రమైన భంగిమల్లో తిప్పటం అంతకన్నా కాదు. యోగ అనేది ఒక విధానం. మనిషి తన జీవితంలోచేరుకోగలిగిన అత్యున్నత స్థితికి అతడిని చేర్చే ఆధ్యాత్మిక సాధనా మార్గంఅన్నారు.ఎడమముక్కుతో గాలిని లోనికి తీసుకుని కుడి ముక్కుతో లోపలి గాలిని నెమ్మదిగా బయటకు వదిలే ప్రాణాయామం చేయించారు. దీనికి వ్యతిరేకంగా చేసేది రెండో ప్రాణాయామం. ఈ విధంగా పన్నెండు సార్లు ఎడమ, కుడి మారుస్తూ ఒక పూట చెయ్యాలి అన్నారు. యోగా చేయడానికితెల్లవారుజాము సమయం శ్రేష్టమైనది, ప్రాణాయామం చేయడానికి కనీసం నాలుగు గంటల ముందు ఏమీ తినకూడదు, మల విసర్జన అనంతరమే ప్రాణాయామం చేయాలి అన్నారు ఈకార్యక్రమానికి స్కూలు విద్యార్థినీ విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పెరవలి మండలం విశ్వహిందూ పరిషత్ సభ్యులు బిజెపి సభ్యులు స్థానిక రాజకీయ నాయకులు అధికారులు హాజరై యోగ ను ఆచరించారు.

## తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జే.ఏ.సీ సభ్యులుగా ఆదిత్య కిరణ్

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మూడు రోజులు పాటు ఢిల్లీలో జరిగిన జాతీయ వినియోగదారుల సమావేశాల్లో రెండు తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీలో సభ్యునిగా కొత్తపేట గ్రామా నికి చెందిన సత్తిరాజు ఆదిత్య కిరణ్ ఎంపిక చేయడం జరిగింది.కొత్తపేటలో వినియోగదారులు మరియు ప్రజల సమస్యల పట్ల అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న ఆదిత్య కిరణ్‌ను ఎంపిక చేయడం పట్ల కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, ముత్యాల బాజ్జి,గుబ్బల మూర్తి,విలేఖరి చోడపనీడి ఏసు పలువురు హర్షం వ్యక్తం చేశారు.


## కొకనాడ అన్నదాన సమాజం,

**సినిమా రోడ్, కాకినాడ పట్టణము, కాకినాడ జిల్లా**

**దేవాదాయ ధర్మాదాయ శాఖ బహిరంగ వేలము ప్రకటన**

కాకినాడ జిల్లా, కాకినాడ నగరం, సినిమా రోడ్‌లో గల కొకనాడ అన్నదాన సమాజంనకు చెందిన ఈ క్రింది పట్టికలో తెలుపబడిన విధముగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ది. 01.07.2024 సోమవారం, ది. 02.07.2024 మంగళవారం దేవాదాయ శాఖ అధికారులతో కార్యనిర్వాహణాధికారి వారి సమక్షంలో బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

| వ. నెం. | బిస్తీర్ణము మరియు చిరునామా | లీజు కాలపరిమితి | చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు | బహిరంగ వేలము జరుగు ప్రదేశం | వేలము పాట తేదీ మరియు సమయము |
|---|---|---|---|---|---|
| 1. | పొలం సామర్లకోట మండలం వి.కె.రాయపురం గ్రామంలో సర్వే నెం.56/1 లో గల ఎ.3.30 సెంట్లు | 2024-25 నుండి 2026-27 | ఎకరం ఒక్కంటికి రూ.10,000/- | వి.కె.రాయపురం గ్రామ పంచాయితీ కార్యాలయములో | ది. 01.07.2024 ఉదయం గం.9.00ల నుండి |
| 2. | పొలం కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామంలో సర్వే నెం. 15/3లో గల ఎ.2.06 సెంట్లు, సర్వే నెం.16/7లో గల ఎ.0.69 సెంట్లు | 2024-25 నుండి 2026-27 | ఎకరం ఒక్కంటికి రూ.10,000/- | కాజులూరు గ్రామ పంచాయితీ కార్యాలయములో | ది. 01.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 3. | కామధేను కాంప్లెక్స్ మెయిన్ రోడ్ కాకినాడ నందు గల షాప్ నెం. F2, F3, F4, F5, F6, F7, F8 | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.25,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 4. | అన్నపూర్ణ ప్లాజా గంజాయం వారి వీధి, మెయిన్ రోడ్, కాకినాడ నందు గల షాప్ నెం. G3, G6, G7, G8, G9, G14, G18, F2, F11, F14 | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.25,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 5. | అన్నదాన సమాజం నందు జరుగు ఫంక్షన్‌లకు లైటింగ్ మరియు టెంట్ సప్లయి చేయుటకు | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.4,00,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |

**బహిరంగ వేలము పాట షరతులు**

1. ఈ బహిరంగ వేలము హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టము 30/87కు లోబడి శ్రీ తనిఖీదారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాకినాడ వారి పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును.
2. సమాజమునకు ఏ విధమైన బకాయి ఉన్నవారు కానీ, సమాజముతో ఇతర ఎట్టి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు. పాటలో పాడుటకు తగిన అర్హత లేనివారిని పాటలో పాల్గొనకుండా చేయుటకు కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. ధరావత్తు చెల్లించినవారు వారి యొక్క గుర్తింపు కార్డు కానీ, రేషన్ కార్డు కానీ, ఆధార్ కార్డు కానీ సమర్పించవలెను.
3. మిగిలిన పాట షరతులు, ఇతర విషయంలు సమాజం ఆఫీస్ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును. 0884-2363095, 9959017221, 8074434279.

ఇట్లు,
పి.వి.వి. సత్యనారాయణమూర్తి
కార్యనిర్వహణాధికారి గ్రేడ్-1

## చర్చల పేరుతో కాలయాపన మాని విధుల్లోకి తీసుకోండి

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కార్మికులను తొలగించి 65 రోజులు పూర్తి అయిన తరువాత కూడా కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా చర్చల ద్వారా కాలయాపన చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి డి. క్రాంతి కుమార్ విమర్శించారు. రాక్ సిరామిక్స్ యాజమాన్యం కార్మికులను అక్రమంగా తొలగించిందని కాని విధుల్లోకి తీసుకోవడానికి మాత్రం కాలయాపన చేస్తూ కార్మికులపై వత్తిడి చేస్తుందని అన్నారు. కంపెనీ గేటు ముందు 11వ రోజు కార్మికులు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. గేటుముందు కూర్చోకూడదంటూ యాజమాన్యం కార్మికులతో వాదనకు దిగింది. అయినా గేటు ముందు నిరసన తెలియజేసే హక్కు తమకు ఉందని, కంపెనీ నుండి అక్రమంగా ఎందుకు తొలగించారో దానికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో చంద్రశేఖర్, గంగాధర్,సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు,అర్జున్ రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జ్యోతుల నవీన్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరుగుతున్న తరుణంలో మా తండ్రి జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల నెహ్రూ నాల్గవసారి శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభ తరుణంలో ఆ అమ్మవారి కరుణాకటాక్షాలు ఆయనపైన, మా నియోజకవర్గంపైన, కాకినాడ జిల్లా పైన ఉండాలని కోరుకున్నాను అని అన్నారు. ఆయన వెంట జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్ అన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్టియుకెలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం జెఎన్టియుకె ఇండోర్ స్టేడియం నందు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) మరియు యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఇన్ఛార్జి కో-ఆర్డినేటర్ డా. జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డా. జి.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చునన్నారు. విద్యార్థి దశ నుండే యోగా సాధన చేయడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవచ్చునని,చైతన్యవంతమైనసమాజాన్ని స్థాపించుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. అదేవిధంగా గత ఏడాది యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో యుసిఇకె విద్యార్థులు బాలుర సీనియర్స్ విభాగంలో మొదటి మూడు స్థానాలు పొంది విజేతలుగా నిలిచారన్నారు. బాలికల సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం, బాలుర జూనియర్స్ విభాగంలో మొదటి రెండు స్థానాలలో నిలవడంతో పాటు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిపోటీలలోఉత్తమప్రతిభ కనబర్చారన్నారు. అనంతరం యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో యోగా శిక్షకురాలు సి.హెచ్.సుధాదేవి వివిధ యోగా ఆసనాలు వేయించి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లుకె.రమణాజీ, ఎం.వి.ఎస్.వి.కిరణ్మయి, డా.పి.వీర లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్‌లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, జెఎన్టియుకె మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బండారు ప్రమాణ స్వీకారం

**- టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నుంచి ఉమ్మడి అభ్యర్థిగా నాలుగోసారి గెలుపొందిన బండారు సత్యానందం శుక్రవారం శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలంలో టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాల నుంచి కార్యకర్తలు బండారు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని స్వయంగా తిలకించేందుకు అమరావతిలో సచివాలయంకు చేరుకుని బండరు ప్రమాణస్వీకారం తిలకించారు. ఎమ్మెల్యేగా బండారు సత్యనందం ప్రమాణ స్వీకారోత్సవం చేయడం పట్ల మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరు వెంకటరాజు (గబ్బర్ సింగ్), సర్పంచులు కాయల జగన్నాథం, మెర్ల రాము, జానా ఆంజనేయులు, ముత్తవత్తుల రాజు, జజ్జారపు శ్రీహరి, కరుటూరి నరసింహారావు, తోటకూర సుబ్బరాజు, ముల్లపూడి భాస్కరరావు, జల్లి కామేశ్వరరావు, పేర్చర్ల పుల్లంరాజు వర్మ, బిజెపి సీనియర్ నాయకులు కుటుంబరావు, మండల జనసేన ఉపాధ్యక్షులు బండారు బాబి, తోట రజిని తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ శాఖ కార్యాలయంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోలు ఏర్పాటు

**ఎటపాకమేజర్న్యూస్ :** అల్లూరి సీతారామరాజు ఎటపాక మండల కేంద్రంలో గల వ్యవసాయశాఖ కార్యాలయంలో గన్నవరం టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లా పూలయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా మంచి పనులు చేయడానికి ముందుకు వస్తుందని, గత ప్రభుత్వంలా కాకుండా వ్యవసాయ రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. కూటమిని ఇంత గొప్ప మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికి కూటమి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి, ఎటపాక వైస్ యంపిపి దొంతు మంగేశ్వరరావు, ఐటీడీపి శ్రీకాంత్, టీడీపీ నాయకులు వసంతల రమేష్, వ్యవసాయ శాఖ అధికారి రాబిన్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా డే

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు యోగా కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా ఆయుర్వేద హాస్పిటల్ యందు యోగ ఇనాగరేషన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారి 2 పి పుల్లయ్య మరియు గ్రామ పెద్దలు పెద్ద బాబు ,చిన్నబాబు ,వెంకన్నబాబు వీరబాబు రమేష్ మరియు ఆయుర్వేద డాక్టర్ యోగా టీచర్స్ మరియు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగినది.అనంతరం పాఠశాల యందు విద్యార్థులచే యోగ ఆసనములనూ వేయించడం జరిగినది. యోగా శిక్షణ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానములో వచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగినది. తదుపరి నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఉండూరు మెయిన్ స్కూల్ యందు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగినది ఈ అంగన్వాడి సెంటర్ నందు గల5 ప్లస్ ఏజ్ విద్యార్థులను ప్రైమరీ స్కూలు యందు జాయింట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐసిడిపి ఉషారాణి గారు సూపర్వైజర్ నిర్మల గారు ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు కేయం ఎంవి ప్రసాద్,ఇజ్రాయిల్ అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.మండలవిద్యాశాఖఅధికారి2 పి.పుల్లయ్య తెలియజేసినారు.

## ప్రశాంత జీవన విధానానికి యోగా గొప్ప సాధనం

**సామర్లకోట,మేజర్న్యూస్:** ఒక వ్యక్తి శారీరక మానసిక ఎదుగుదలకు ,ప్రశాంత జీవన విధానానికి యోగా గొప్ప సాధనం అని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, స్థానిక పి.ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్, అయోధ్య రామ పురం ప్రధానోపా ధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని విద్యార్థులకు యోగా వల్ల ప్రయోజనాలను వివరిం చారు.వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం మార్గదర్శ నంలో విద్యార్థులకు యోగాసనాలను వివరిస్తూ నిర్వహించారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన పాఠశాల విద్యార్థి కిలారి యశ్వంత్ చేసిన యోగాసనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే సంకల్పం ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం,ఉపాధ్యాయులు వి.రాజు, జి గోవిందు, కె అరుణ,కే వివి సత్య నారాయణ, ఏ.ఎల్.వి.కుమారి,కే శ్రీనివాస్,శ్రీవల్లి,వల్లి, బి.శ్రీ లక్ష్మీ,సి హెచ్ భద్ర,పి. బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## అఫీషియల్ విజిట్‌లో భాగంగా పెరవలి లయన్స్ క్లబ్‌ను సందర్శించిన గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు

పెరవలి, మేజర్ న్యూస్ : అఫీషియల్ విజిట్ లో భాగంగా 316 జి లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు జూన్ 21వ తేదీ శుక్రవారం పెరవలి మండలం లయన్స్ క్లబ్ ను సందర్శించి లయన్స్ క్లబ్ ద్వారా చేసిన, చేస్తున్న సామాజిక కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను పరిశీలించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెరవలి వశిష్ట స్కూల్లో జరుగుతున్న యోగ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు చేస్తున్న యోగా శిక్షణ ను పరిశీలించి వారికి మెలకువలను నేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మచ్చటిస్తూ అంతర్జాతీయ యోగ దినోత్సవం విశిష్టతను వారికి తెలియజేశారు. ప్రపంచ దేశాలకే యోగా ని పరిచయం చేసింది మన భారతదేశమే అన్నారు. మన దేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాజానికి స్ఫూర్తిని ఇచ్చే ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అందరికి ఆదర్శంగా ఉంటూ యోగాను ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు ఆచరించేట్టు చేశారని అన్నారు. 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగాలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు యోగా వల్ల మనకు మనతోపాటు మన సమాజానికి జరిగే మేలు ని ఉదాహరణలుగా చూపుతూ పిల్లలందరూ భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదిగి సమాజానికి దేశానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. తదుపరి యోగాలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు భోజనాల కు ఉపయోగపడే స్టీల్ ప్లేట్లు గ్లాసులు బహుమతిగా అందజేశారు. తదుపరి వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ నిర్వహిస్తున్న గోసాల ను పరిశీలించి గోవులకు మేత అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా లైన్స్ నాయకులు ఉలుసు భాస్కరరావు పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్య నాయుడు పెరవలి మండలం లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ సలాది ఉదయ భాస్కరరావు డైరెక్టర్ ఏడిద వీర వెంకట సత్యనారాయణమూర్తి వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ ఓలేటి నారాయణరావు, డైరెక్టర్ ఉదయలక్ష్మి, స్కూలు సిబ్బంది వెంకటేశ్వర శర్మ, సౌజన్య, నాగమణి, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కాకినాడ,మేజర్న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉచిత యోగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు.ఈసందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ యోగా ద్వారా ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. మన శరీరానికి వ్యాయమం చాలా అవసరమని ప్రతిరోజు వ్యాయమం చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచునన్ని ప్రతిరోజు ప్రాక్టీస్ చేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ 'ఎశీస్ర్ఘు టశీతీ ంవశ్రీట ఖఅ ంశీషిఅ-ఖ్ఏ' అని తెలియపరిచారు. అలాగే ఈ కార్యక్రమంలో 'ఇషా ఫౌండేషన్' వారు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 'ఇషా ఫౌండేషన్' ఒక స్వచ్ఛంద, లాభాపేక్ష లేని సంస్థగా పేర్కొన్నారు. వ్యాయమం, మెడిటేషన్ ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు ఒక నిర్దేశ లక్ష్యసాధన సాధ్యపడుతుందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్జి.నాగశ్రీకాంత్ఇషా ఫౌండేషన్ వాలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్. సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, శ్రీనగర్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ యోగా థెరపిస్ట్ అవార్డు గ్రహీత యోగా గురువు జ్యోతుల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్ మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలని అన్నారు. తదనంతరం యోగా గురువు జ్యోతులు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్న ఒత్తిడి, ఆందోళనను తగ్గించి వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని, అతి ముఖ్యంగా విద్యార్థి దశలో యోగా నిత్యకృత్యం కావాలని అన్నారు. అనంతరం యోగా గురువు కొన్ని ప్రత్యేక మెళకువలు మరియు సూచనలతో యోగ సాధన చేయించారు. తదుపరి గొల్లప్రోలు నుండి విచ్చేసిన జ్యోతుల నాగేశ్వరరావు గారిని ఆదిత్య విద్యాసంస్థల తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, శ్రీనగర్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, కో-ఆర్డినేటర్ రజని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యోగా అనేది ప్రాచీన భారతీయ జీవిత విధానం

**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** శుక్రవారం ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా రామచంద్రపురం డీఎస్పీ అద్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సిబ్బందితో యోగ చేసి యోగ ప్రముఖ్యను వివరించారు యోగా మన మనసును ప్రశాంతం చేస్తుంది, ఒత్తిడిని అధిగమిస్తుంది శరీరాన్ని మృదువుగా చేస్తుందని సమతుల్యం మరియు ఆరోగ్యకరమైన జీవితానికి యోగా అనేది ఒక మార్గం అని డిఎస్పీ అన్నారు. నిత్యం ఉద్యోగ ఒత్తిడిలో ఉండే పోలీసులకు యోగ అనేది అవసరం, యోగ ఒక ఉపసమనం అన్నారు.10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2024 సందర్భముగా రామచంద్రపురం పట్టణములోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం నందు జిల్లా ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ ఎస్.కె. ఖాదర్ భాషా పర్యవేక్షణలో, డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా యోగా డేని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారులు మండపేట రూరల్ సీఐ శ్రీధర్, రామచంద్రపురం సీఐ పి. దొర రాజు మరియు సబ్ డివిజన్ ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ భూమిపై సర్వ హక్కులు మాకే వున్నాయి - భూ బాధితులు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** 129,129/అ సర్వే నంబర్ గల భూమిపై సర్వ హక్కులు మాకే ఉన్నాయని, అ భూమి మా తాతల, తండ్రుల దగ్గర నుంచి వారసత్వంగా వస్తుంది అని, అ భూమిని కొందరు భూ అక్రమార్కులు ఆక్రమించాలనుకుంటున్నరు అని భూబాధితులు కొత్తపల్లి నాగేంద్రబాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు మీడియా ముందు శుక్రవారం గోడు వెళ్ళబోసుకున్నారు. భూబాధితులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నాగేంద్ర బాబు తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ వాస్తవ్యులము అని, రాయణ పేట పంచాయతీ కె.ఎన్.పురం గ్రామ సమీపాన 129,129 అ సర్వే నంబర్ గల భూమిని కొందరు భూఅక్రమార్కులు దౌర్జన్యంగా ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని, మా భూమిని దున్నీ అ భూమిలో విత్తనాలను చల్లారని, అడిగినందుకు మాపై దాడికి పాల్పడుతున్నారని, ఇట్టి విషయాని పలుమార్లు ఊరి పెద్దలకు, ఎటపాక రెవిన్యూ అధికారులకు, పోలీస్ శాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది

## అధికారులకు సత్కారాలు..

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వతిక ఎన్నికలు - 2024లో ఉత్తమ సేవలు అందించిన అధికారులను జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి హిమాన్ష్ శుక్లా అభినందించారు. అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో ఎలక్షన్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఎన్నికల అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి సత్యనారాయణతో పాటుగా కొత్తపేట తహశీల్దార్ జి.ఏలీషా,రావులపాలెం తహశీల్దార్ అశోక్ వర్మ,ఆత్రేయపురం తహశీల్దార్ ఎమ్.వెంకటరామయ్యా, ఆలమూరు తహశీల్దార్ అనిల్ కుమార్,ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ ప్రసున,కొత్తపేట మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. ఏడుకొండలు,ఆర్డీవో సి.సి వి.వెంకటేష్,ఆర్డీవో సబార్డినెటర్ ఎండీ ఖాదర్ వలీ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్నారు.వీరిని పలువురు అభినందించారు.

## అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి ప్రమాణ స్వీకారం

**పెదపూడి, మేజర్ న్యూస్ :** అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ సమావేశాలు తొలి రోజు సభ్యుల ప్రమాణ స్వీకారంలో భాగంగా నల్లమిల్లి ప్రమాణం చేసారు. 2014లో అనపర్తి ఎమ్మెల్యేగా విజయం సాధిం చగా, 2019లో ఓటమి పాలయ్యారు. 2024లో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పై 20, 850 ఓట్లతో విజయం సాధించి రెండవ సారి ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి సారి టీడీపీ నుండి, ప్రస్తుతం బీజేపీ నుండి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం నల్లమిల్లి ఫోన్లో మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం ప్రజలు తన పై నమ్మకం ఉంచి గెల్పించినదుకు కృతజ్ఞతలు తెలియచేసారు. నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

**దస్తావేజు పోయినది**

ది. 10-11-2019వ తేదీన పూర్వం తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం చెల్లూరు గ్రామ కాపురస్తులు ముత్యాల శ్రీధర్ గారికి చెందిన య.1-50 సెంట్లు భూమి (దస్తావేజు నెం.5158/2014) ని నా పేరున కండీషనల్ క్రియ అగ్రిమెంటు వ్రాసినారు. సదరు దస్తావేజు నా పొజిషన్‌లో ఉండగా గండ్రేడు నుండి పెదపూడి వెళుచుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

**మద్దూకూరి సత్యనారాయణమూర్తి,**
తండ్రి : నారాయణరావు
డోరు నెం. 4-24, గండ్రేడు గ్రామం,
పెదపూడి మండలం, కాకినాడ జిల్లా

## శ్రీశ్రీశ్రీ సత్యానంద స్వామి ఆశ్రమములో ఘనంగా యోగా దినోత్సవము

– పాల్గొన్న యాళ్ల దొరబాబు

**అల్లవరం, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రినరేంద్రమోడీ పిలుపుమేరకు అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సత్య నంద స్వామి ఆశ్రమమ్ అర్షవిజ్ఞానభారతి కేంద్రంలో యోగ డే నిర్వహించారు. ఈ యోగాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ డే దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఉదయాన్నే లేచి యోగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆశ్రమానికి సుంకర సాయి, లింగం చిన్ని, కటికిరెడ్డి బాబీ, గునిశెట్టి రోహిణి కుమార్, రేకాడి వర్మ, అడపా శ్రీనివాస్, మేకల చంటి, కట్టా సత్యనారాయణ మూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అధికారులకు సత్కారాలు..

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వతిక ఎన్నికలు – 2024లో ఉత్తమ సేవలు అందించిన అధికారులను జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి హిమాన్ష్ శుక్లా అభినందించారు. అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో ఎలక్షన్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఎన్నికల అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి సత్యనారాయణతో పాటుగా కొత్తపేట తహశీల్దార్ జి.ఏలీషా,రావులపాలెం తహశీల్దార్ అశోక్ వర్మ,ఆత్రేయపురం తహశీల్దార్ ఎమ్.వెంకటరామయ్యా, ఆలమూరు తహశీల్దార్ అనిల్ కుమార్,ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ ప్రసునా, కొత్తపేట మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె.ఏడుకొండలు,ఆర్డీవో సి.సి వి. వెంకటేష్,ఆర్డీవో సబార్డినెటర్ ఎండీ ఖాదర్ వలీ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్నారు.వీరిని పలువురు అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

– సూర్యారావుకి మనం ఇచ్చిన ఘనమైన నివాళి
– సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్.ఎల్.సి ఎంవిఎస్ శర్మ

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** దేశంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలపై ముప్పెట దాడి పెరిగిందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైన ఉందని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్.ఎల్.సి ఎం వి ఎస్ శర్మ అన్నారు. సిపిఎం మాజీ కౌన్సిలర్ కార్మిక నేత యాసలపు సూర్యారావు 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక యాసలపు సూర్యారావు స్మారక భవనంలోని కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన జాతీయ ఉద్యమం, సమకాలీన రాజకీయ పరిస్థితులపై జరిగిన సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం, లౌకికవాదం ప్రమాదంలో ఉందని వీటిని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని ఆయన అన్నారు. దేశంలో మతం పేరుతో రాజకీయాలు చేసి ప్రజలను విభజించు పాలించు అన్న బ్రిటిష్ నినాదాన్ని నేడు అమలు చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటులో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను తొలగించి ఆర్ఎస్ఎస్ నేత సావర్కర్ విగ్రహాన్ని పెట్టేందుకు ప్రయత్నం చేయడం స్వాతంత్ర్య సమరయోధుల్ని కించపరచడమేనని అన్నారు. గాంధీజీ చేసిన స్వాతంత్ర్య పోరాట వారసత్వాన్ని చెరిపేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలో పన్నుతుందని అందులో భాగంగానే గాంధీజీని చంపిన గాడ్సే విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని ఆలోచన చేయడం దారుణమని అన్నారు. దేశంలో ప్రజల మధ్య తీవ్ర ఆర్థిక అగాధాలు పెరిగాయని పేర్కొన్నారు.

ఒకపక్క ధనవంతులు మరింత ధనవంతులుగా అవుతుంటే, మరోపక్క పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, వీటికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు మాఫీ చేసే ప్రభుత్వం పేదల పక్షాన కనీసం ఆలోచన కూడా చేయట్లేదని విమర్శించారు. దేశ సంపద విదేశాల్లో మూలుగుతుందని అన్నారు. సమాజంలో ప్రజలపై మార్కెట్ ఆధిపత్యం పెరిగిందని, ప్రజలు ఏం కొనాలో ఏం తినాలి నిర్ణయించేది మార్కెట్ అని అన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పులు అవసరమని లేకపోతే ప్రజలంతా మార్కెట్ చట్రం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. చదువుకున్న యువకులకి ఉద్యోగాలు లేవని, పంట పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని దుయ్యబట్టారు. కార్మికునికి పోరాడి సాధించుకున్న హక్కుల నిర్వీర్యానికి మోడీ సర్కార్ విధానాల రూపొందించిందని విమర్శించారు. దేశంలో ఆకలి చావులు పెరిగాయని, కానీ ప్రభుత్వాలు అటుగా ఆలోచనలు చేయడం లేదని విమర్శించారు. దేశంలో స్వేచ్ఛపై తీవ్రమైన దాడి జరుగుతుందని, దీని గురించి ప్రశ్నించే వారిని అక్రమంగా జైల్లో పెడుతున్నారని పేర్కొన్నారు. లౌకికవాదం, సమైక్యవాదాలను పూర్తిగా నిర్వీర్యం చేసి, రాష్ట్రాలపైన, మతం పైన కేంద్రం ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని మోడీ సర్కార్ కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. యాసలపు సూర్యారావు పెద్దాపురంలో పేదల పక్షాన నిరంతరం పోరాడే కార్మిక నాయకుడని అన్నారు. కార్మికుల ఐక్యత కోసం కార్మిక సంఘాల ఏర్పాటు చేసి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడారని అన్నారు. అలాగే ఒక కవిగా కవుల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపారు. కనుక ఆయన మార్గంలో పనిచేసే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దాపురం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాసు, డి క్రాంతి కుమార్, కేదారి నాగు, సిపిఎం మాజీ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ, చల్లా విశ్వనాథం, గడిగట్ల సత్తిబాబు, దాడి బేబీ, జోస్యుల కృష్టబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి.కృష్ణ, ఆర్. వీర్రాజు, డి.సత్యనారాయణ, ఎమ్.రాంబాబు, ఆర్. అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** పతంజలి యోగ సమితి మరియు వివేకానంద మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగింది.

కుసుమ హారనాథ్ బాబా మందిరం, ఉడతా వారి వీధి, ధవళేశ్వరం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ఉడతా రంగారావు, పిన్నింటి ఏకబాబు, ఒంటెద్దు స్వామి మాట్లాడుతూ యోగా ఆవశ్యకత, విశిష్టత తెలియజేసారు. పాల్గొన్న వారితో యోగా శిక్షకులు తలాటం ప్రకాష్ యోగా సాధన చేయించారు. అనంతరం మెయిన్ రోడ్ వెంబడి కాటన్ పేట సెంటరు నుండి బస్టాండు వరకు యోగా చెద్దాం–ఆరోగ్యంగా వుందాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండలరావు, ఉడతా శ్రీరాములు,బుడపనేటి మహేష్, రాపేటి గణపతి, ఖండవల్లి జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్‌లో ప్రపంచ యోగా దినోత్సవం

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్‌లో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి, సీనియర్ సివిల్ జడ్జి డా.దీప దైవకృప, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.బుల్లెమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం, పలువురు న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో అంతర్జాతీయ యోగా డే

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఎం.సి. నవోదయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత అంబిక అధ్యక్షత వహించగా, కేరళ రాష్ట్రానికి చెందిన బి.సత్యన్ అనే యోగా మాస్టార్ యోగా ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ, యోగా విశేషతను, దాని వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ సీనియర్ మోస్ట్ టీచర్ మరియు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యం..

– 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి

పిఠాపురం, మేజర్ న్యూస్ : యోగాతోనే ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటారని 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పిఠాపురం లైన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులచే యోగా గురువు ఎన్వి రమణ పలు రకాల యోగాసనాలు చేయించారు. అనంతరం జడ్జి ఎ. వాసంతి మాట్లాడుతూ... మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగ తప్పనిసరిగా చేయాలని, తద్వారా ఆరోగ్యవంతంగా, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవితం కొనసాగుతుందని ఆమె అన్నారు. మనం ప్రతినిత్యం ఎన్నో ఒడిదుడుకుల మధ్య జీవిస్తున్నామని, ఆ ఒడిదుడుకులు తగ్గాలంటే తప్పనిసరిగా యోగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజు ఉదయాన్నే ప్రతి ఒక్కరు యోగా చేయడం ద్వారా శారీరక రుగ్మతలు పోయి ప్రశాంత వాతావరణంలో ఆరోగ్యవంతంగా జీవిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. బాబు, మెజిస్ట్రేట్ ఎం విజయ రామేశ్వరి, బార్ అసోసియేషన్ సభ్యులు ఏ కే వై రెడ్డి తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల ఉన్నత స్థితికి ప్రభుత్వ విద్యే మార్గం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** చిన్నారుల ఉన్నత భవిష్యత్ కు ప్రభుత్వ విద్యే సరైన మార్గమని మండల విద్యాశాఖధికారి 2 పి పుల్లయ్య, సిడిపివో ఉష లు అన్నారు. సామర్లకోట మండలం ఉండూరు, అచ్చంపేట గ్రామాల్లో అయిదేళ్లు నిండిన అంగన్వాడీ చిన్నారులకు గ్రాడ్యూయేషన్, వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ఎంఈవో పుల్లయ్య, సిడిపివో ఉషలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదుకునే విద్యార్థులు మానసిక ప్రశాంతత కలిగి ఉంటారన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యాబ్యా సం చేయడం ద్వారా మంచి ఫలితాలు పండుతారన్నారు. ఆహ్లాధ వాతా వాతణంలో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి ఉన్నత భవిష్యత్‌కు తల్లిదండ్రులు దోహదపదాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా అంగన్వాడీ సూపర్ వైజర్ నిర్మల కుమారి, పాఠశాలల హెచ్ఎంలు,ఉపాధ్యాయ అంగన్వాడీలు పాల్గొన్నారు.

## చిన్నయ్యపాలెంలో తెలుగుదేశం సంబరాలు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో సుమారు 200 మంది తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, ప్రజలు టీడీపీ ప్రభుత్వం ఏర్పడినందుకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విజయం సాధించిన ందుకు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకు న్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, పీహెచ్ సి మాజీ చైర్మన్ వాసంశెట్టి గంగాధర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బారంగి అనుదీప్, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, చెక్కా పండుబాబు,తెడ్ల రాంబాబు, సాగి చిన్నమ్ములు, రేలంగి శ్రీను, ఎలిశెట్టి అప్పన్న, మంత్రిప్రగడ రాజారావు, కుంజం ప్రకాశం, మార్నీడి రామచక్రి,తోట వీరబాబు, లకంసాని మల్లిబాబు, గూడెం చిన్నాలమ్మ, బత్తుల లక్ష్మి, కొరకుటి లక్ష్మయ్య, గూడెం కన్నయమ్మ, తెడ్ల లక్ష్మి, గూడెం శ్రీను, కోపూరి మల్లిబాబు, కోపూరి గంగాధర్, రాధ తదితరులు మరియు జనసేన, బీజేపీ, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గడపగడపకు గ్రామశాఖ

– ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు – గ్రామ శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి

**అనపర్తి, మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ నాయకులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అనపర్తి నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారీ మెజారిటీతో గెలిపించినందుకు గాను మండలంలోని, పొలమూరు గ్రామ శాఖ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలందరకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పొలమూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు గ్రామ శాఖ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానికంగా ఉండే ఆయా శాఖల అధికారులను వెంటబెట్టుకొని, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు కలిసి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, అవకాశం ఉన్నంతవరకు తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పొలమూరు గ్రామమును అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ అగ్రగామిగా నిలబెడతామని అన్నారు. గత ప్రభుత్వం, సంబంధిత ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు వద్దకు వెళ్లడం గాని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించుటలో గాని విఫలమయ్యారని, తద్వారా గ్రామంలో అనేక సమస్యలు తిష్ట వేసాయని అన్నారు. ఏసీ రూముల్లో కూర్చుని బటన్ నొక్కితేనే పరిపాలన అనుకోవడం సరైన విధానం కాదని అందుకే రాష్ట్రంలోను, అనపర్తి నియోజకవర్గంలోనూ కూటమికి అధికారం చేపట్టారని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా నన్ను గానీ, గ్రామ శాఖ నాయకులను గాని, మా కార్యకర్తలను గాని ఎవ్వరినైనా సంప్రదించవచ్చని, ఏ సమస్యనైన సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, ఎన్ డి ఏ నాయకులు ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి, నీలంశెట్టి నాగేశ్వరరావు, మండ సత్యనారాయణరెడ్డి, కొవ్వూరు కాశీ విశ్వనాథరెడ్డి, జియ్యన్నరెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి ప్రభాకర్ రెడ్డి, జమ్మి, నీలం శెట్టి ప్రకాష్, ద్వారంపూడి బుల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్పులో ఎవరి బలవంతం లేదు -ముద్రగడ

**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** మార్పుకు దరఖాస్తు చేసుకోలేదని, కేవలం తన సొంత నిర్ణయంతోనే పేరు మార్పు చేసుకున్నానని ముద్రగడ తెలిపారు. మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం శు క్రవారం కిర్లంపూడిలోని తన నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. గత ఎన్నికలకు ముందు వైసిపి లో చేరిన తర్వాత పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని సవాల్ చేశారు. జరిగిన ఎన్నికల్లో పిఠాపు రంలో పవన్ కళ్యాణ్ అధిక మెజారిటీతో గెలవడంతో ఎన్నికల అనంతరం ముద్రగడ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి తాను చేసిన సవాల్ లో భాగంగా పిఠాపురంలో పవన్ గెలవడంతో తన పేరు మార్పు కోసం గెజిట్ కు దరఖాస్తు చేసుకుంటున్నానని గతంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు. తాజాగా ముద్రగడ గెజిట్ కోసం చేసుకున్న దరఖాస్తు ఆమోదం పొందిందని పద్మనాభ రెడ్డి గా పేరు మార్చుకున్నట్లు ముద్రగడ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ %%% ఎవరి ఒత్తిడితోనో పేరు మార్పుకు దరఖాస్తు చేసుకోలేదని, కేవలం తన సొంత నిర్ణయంతోనే పేరు మార్పు చేసుకున్నానని ముద్రగడ తెలిపారు. ప్రత్యేక హోదా స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ కఱషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మీ అదుగుజాడల్లో నడుస్తున్నాయి కాబట్టి కాపులకు న్యాయం చేయండంటూ పేర్కొన్నారు. జన సైనికులతో తన మీద బూతులతో దాడులు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, పవన్ కళ్యాణ్ జన సైనికులకు ఇది మంచి పద్ధతి కాదని ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. తన కుటుంబాన్ని జనసైనికులతో దాడులు చేయించి తమను చంపేయండని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని, రాజకీయాల్లో ఇలాంటి దాడులు చేయడం తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని, ప్రతిపక్షాలపై దాడులు జరగకుండా పవన్ కళ్యాణ్ టిడిపి పార్టీకి సూచనలు చేయాలని కోరారు.

## డీజిల్ అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించిన అధికారులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : యానాం(పుదుచ్చేరి యూటీ) నుంచి అక్రమంగా డీజిల్ రవాణా జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారంపై విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతోకలిసి సంయుక్తముగా కాకినాడ జిల్లాలోని కాజులూరు మండలంలోని కోలంక గ్రామ సమీపములో టాటా వాహనం నెంబర్ 718 ను నిలుపుదల చేసి తనిఖీ చేయగా, సదరు వాహనం నందు 16 డ్రమ్ములలో సుమారు 3,200 లీటర్ల డీజిల్ ను గుర్తించటమైనది.

సదరు డీజిల్ ను వాహనం యజమాని జొజ్జవరపు (శ్రీనివాస్ రాము వారి ఆదేశాల మేరకు డ్రైవర్ శ్రీ కారుకొండ కృష్ణ రాజు వారు యానాం (పుడిచ్చేరి )లోని బస్ స్టాండ్ సమీపములోని పెట్రోల్ బంక్ నుండి లీటరుకు రూ. 84/– ఎటువంటి బిల్లులు లేకుండా కొనుగోలు చేసి సదరు డీజిల్ ను పెద్దపూడి మండలములో గల అతని యొక్క ( జొజ్జవరపు (శ్రీనివాస్) చేపలు మరియు రొయ్యల చెరువుల మోటార్ ఇంజిన్లకు. ఉపయోగించుట కొరకు రవాణా చేయుచున్నారు. సదరు డీజిల్ అక్రమ రవాణా చేయుట కారణముగా సుమారు రూ 12,68,800/– లు విలువ గల 3,200 లీటర్ల డీజిల్ ను మరియు వాహనమును సివిల్ సప్లయ్స్ అధికారులు, కాజులూరు వారు సీజ్ చేసి సంబందిత వ్యక్తులపై ఆర్డర్ 1980 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది.ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. శ్రీ కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పెట్రోల్ ఉత్పత్తుల అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా ఆక్రమముగా పెట్రోల్ ఉత్పత్తుల కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు.ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు జగన్నాధరెడ్డి, కిషోర్, శివ, సి.ఎస్.డి.టి లక్ష్మీప్రసన్న మరియు వి.ఆర్.ఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యేగా నాల్గవసారి
## ప్రమాణస్వీకారం చేసిన జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్ న్యూస్ :** జగ్గంపేట శాసనసభ్యులుగా నాల్గవసారి జ్యోతుల నెహ్రూ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో ప్రోటేమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. జ్యోతుల వెంకట అప్పారావు నెహ్రూ అనే నేను అంటూ ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. 1994లో మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన 1999, 2014,2024లలో ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఆయన మెట్ట ప్రాంతానికి నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చి అపర భగీరథుడిగా పేరు తెచ్చుకున్నారని పలువురు ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజవర్గ ప్రజలు నన్ను నాలుగోసారి చరిత్రలో కని విని ఎరగని అత్యధిక మెజార్టీతో గెలిపించారని గెలి తను ఇచ్చిన త్రాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నేను ఇచ్చిన నాలుగు హామీలను రాబోయే ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తానని ఆయన అన్నారు.

## డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దాం

– యువతపై మాదికద్రవ్యాలు ప్రభావం పడకుండా అరికడదాం
– స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా అరికడదామని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొవ్వూరు నందు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో, మంగళగిరి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రాజమహేంద్ర వరం మరియు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆఫీసర్ పి.సోమశేఖర్ సంయుక్త ఆదేశాలు మేరకు ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలును వివరిస్తూ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినదన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ. కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నా మన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు చేస్తున్న వారి సమాచారం తెలియజేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతు ందని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం నందు కళాశాల ప్రిన్సిపాల్ డా.జే.. సునిత, ఇతర లెక్చరర్స్, గవర్యమెంట్ హాస్పటల్ డా. డి సత్యాకుమారి, హై స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని యువత డ్రగ్స్ వినియోగం పట్ల కలుగు అనార్థలను బాలబాలికలకు వివరించారు.